
RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

మంగళవారం, 06 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 03 | సంచిక 59




## ఆ పార్టీ నేతలు భయపడి సభను వదిలి వెళ్లారు



**హైదరాబాద్ :** తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలకు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ హాజరుకాకపోవడంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తీవ్ర విమర్శలు చేశారు. శాసనసభలో శుక్రవారం మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వహించిన ఆయన, ప్రజా సమస్యలపై చర్చ నుంచి తప్పించుకోవడమే బీఆర్ఎస్ వైఖరని మండిపడ్డారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పాలమూరుఉ రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై చర్చ జరగాలని బీఏసీ (దీూజ)లో బీఆర్ఎస్ పట్టుబట్టిందని భట్టి గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం చర్చకు సిద్ధమవ్వగానే, సమాధానం చెప్పలేక ఆ పార్టీ నేతలు భయపడి సభను వదిలి వెళ్లారని ఆరోపించారు. "ఏదైనా అంశంపై ఇబ్బంది అనిపించిన రోజున వాకౌట్ చేస్తే అర్థం ఉంది. కానీ మిగతా రోజులన్నీ సభకు ఎందుకు రాలేదో బీఆర్ఎస్ ప్రజలకు సమాధానం చెప్పాలి" అని భట్టి ప్రశ్నించారు. అసెంబ్లీకి రాకుండా ప్రజల గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఇక శాసనమండలిలో ఎమ్మెల్సీ కవిత భావోద్వేగానికి గురైన అంశంపై స్పందించిన భట్టి, ఆమె మాట్లాడిన ప్రతి మాట సభ రికార్డులో నమోదైందని తెలిపారు. సభలో జరిగిన పరిణామాలన్నింటినీ ప్రభుత్వం గమనిస్తోందని, నిబంధనల ప్రకారమే చర్చలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో మార్పులు చేసి రాష్ట్రాలపై భారం మోపుతున్న విషయంపై చర్చించాల్సిన బాధ్యత ప్రతిపక్షనిదే కాదా అని భట్టి ప్రశ్నించారు. "ఉపాధి హామీ పథకం బీఆర్ఎస్‌కు ఇంపార్టెంట్ కాదా? పేదల సమస్యలను మీరు గుర్తించారా లేదా? చర్చలో పాల్గొనకుండా సభను బహిష్కరించడం ప్రజలకు చేసిన అన్యాయమే" అని ఆయన ఫైర్ అయ్యారు. శాసనసభ ఎన్ని రోజులు జరగాలి, ఏ అంశాలపై చర్చించాలన్నది పూర్తిగా స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని భట్టి స్పష్టం చేశారు. ప్రభుత్వం మాత్రం ప్రజా సమస్యలపై ఏ సమయంలోనైనా చర్చకు సిద్ధంగా ఉందని, బీఆర్ఎస్ తన వైఖరిని మార్చుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క హితవు పలికారు.

## కృష్ణా జలాలపై బీఆర్ఎస్‌ది రాజకీయ డ్రామా



**హైదరాబాద్ :** తెలంగాణ రైతుల ప్రయోజనాల కంటే బీఆర్ఎస్‌కు రాజకీయాలే ముఖ్యమయ్యా యని మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థా యిలో విమర్శించారు. కృష్ణా జలాల పంపకాల్లో తెలంగాణకు 299 టీఎం సీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలకు ఎలా ఒప్పుకున్నారో బీఆర్ఎస్ సమా ధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాలను ఏపీకి దోచిపెడుతోందని కేసీఆర్ ఆరోపిస్తున్నారని, కానీ వాస్తవ పరిస్థితులు ప్రజలకు తెలియ జేయాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో చర్చ పెట్టినప్పుడు బీఆర్ఎస్ సభకు ఎందుకు రాలేదని జూపల్లి ప్రశ్నించారు. కృష్ణా జలాలపై నిజంగా చర్చకు సిద్ధమైతే అసెంబ్లీకి వచ్చి వాదించాలని ఆయన సవాల్ విసిరా రు. కేంద్రంతో కేసీఆర్‌కు మంచి సంబంధాలు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల కోసం వాటిని వినియోగించలేదని మంత్రి ఆరోపించారు. జూరాల ప్రాజెక్ట్ నుంచి శ్రీశైలంకు నీటి వనరును మార్చడం వెనుక అవినీతి ఉందని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. జూరాల కింద రిజర్వాయర్ ఎందుకు నిర్మించలేదని, కల్వకుర్తి కింద రిజర్వాయర్ ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. అదేవిధంగా, సరైన ప్రదేశం కాకపోయినా ప్లేగ్రౌండ్‌లా ఉన్న ప్రాంతంలో 50 టీఎంసీల సామర్థ్యంతో మల్లన్న సాగర్‌ను నిర్మించారని విమర్శించారు. ఈ నిర్ణయాల వల్ల రైతులకు తగిన ప్రయోజనం దక్కలేదని ఆయన అన్నారు. కృష్ణా జలాల విషయంలో బీఆర్ఎస్ మాటలకు, చర్యలకు పొంతన లేదని, ప్రభుత్వం మాత్రం పారదర్శకంగా చర్చకు సిద్ధంగా ఉందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

## ఏపీ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, జనవరి 5:** ఏపీ ప్రాజెక్టులపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలవరం– నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం– నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. (సోమవారం) అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్ చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలవరం– నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ– గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు – రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## అతిత్వరలో మావోయిస్టు రహిత రాష్ట్రంగా తెలంగాణ



**హైదరాబాద్, జనవరి 5:** తెలంగాణ రాష్ట్రం త్వరలోనే మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారనున్నట్లు పోలీసులు వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణకు చెందిన కేవలం 17 మంది మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని పోలీసు వర్గాలు పేర్కొ న్నాయి. వీరి పూర్తి వివరాలతో కూడిన జాబితా ఇప్పటికే పోలీసుల వద్ద ఉందని తెలి పారు. ఈ 17 మంది మావోయిస్టులు లొంగిపోతే, తెలంగాణ పూర్తిగా మా వోయిస్టు ప్రభావం నుంచి విముక్తమవు తుందని అధికారులు స్పష్టం చేశారు. నేపథ్యంలో తెలంగాణ డీజీపీ శివధర్ మావోయిస్టులులొంగి పోవాలనివిజ్ఞప్తి చేశారు. నేరాలు జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడమే కాకుండా, ముందుగానే నేరాలను నివారించడం కూడా ఆధునిక పోలీసింగ్‌లో భాగమని సజ్జనార్ స్పష్టం చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు సుప్రీంలో హరీశ్‌రావుకు ఊరట



**న్యూఢిల్లీ, జనవరి 5:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకుసుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్పీని సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావును విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ సుప్రీం కోర్టులో తెలంగాణ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్ర వాదనలు వినిపించారు. అయితే గతంలోనే తన ఫోన్‌ను ట్యాప్ చేయించారంటూ మాజీ మంత్రి హరీష్ రావుపై రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయ్యింది. దీన్ని సవాల్ చేస్తూ హరీష్ రావు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా.. సరైన ఆధారాలు లేనందున ఈ కేసును కొట్టివేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై ఈరోజు సుప్రీంలో విచారణ జరుగగా.. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకోబోమని జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం తేల్చిచెప్పింది. జోక్యం చేసుకునేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది.

## తెలంగాణలో విద్యా వ్యవస్థ ఆగమైతోంది



**హైదరాబాద్ :** శంషాబాద్‌లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్‌లో జరిగిన ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వ విద్యా రంగం పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో, ప్రస్తుత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని విమర్శించారు. ఒక తరం భవిష్యత్తు నాశనమయ్యేలా విద్యా వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశారని ఆయన మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సుమారు 6 వేలు స్కూళ్లు మూతబడితే, వాటిని తెరిపిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఈ ఒక్క ఏడాదిలోనే మరో 1500 స్కూళ్లను మూసివేసిందని బండి సంజయ్ ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలైన టీచర్లు, బెంచీలు, మరుగుదొడ్లు లేకపోవడం వల్లే దాదాపు 2 వేలకు పైగా స్కూళ్లలో ఈ ఏడాది ఒక్క విద్యార్థి కూడా చేరలేదని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇస్తామన్న 5 లక్షల భరోసా కార్డులు, ఉచిత ఇంటర్నెట్, స్కూటీల హామీలు ఏమయ్యాయని ఆయన నిలదీశారు. ముఖ్యంగా ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు రూ. 10 వేల కోట్లకు చేరడంతో రాష్ట్రంలో ప్రైవేట్ కాలేజీలు మూతపడుతున్నాయని, దీనివల్ల వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజుల కోసం కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం యువతను వంచిస్తోందని, నిరుద్యోగుల పక్షన నిలబడి ఏబీవీపీ కార్యకర్తలు పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అంతకుముందు, ఏబీవీపీ దిగ్గజ నేత జనమంచి గౌరీశంకర్ జీ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన 'యువ పురస్కారాన్ని' నల్గొండకు చెందిన సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్‌కు బండి సంజయ్ అందజేశారు. గౌరీశంకర్ జీ జీవితం విద్యార్థి లోకానికి ఆదర్శమని, నక్సలిజం కోరల్లో చిక్కుకున్న విద్యార్థులను బ్యాలెట్ వైపు మళ్లించిన గొప్ప నాయకుడని కొనియాడారు. 2026 మార్చి నాటికి దేశాన్ని నక్సల్స్ రహిత భారత్‌గా మార్చడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు వద్దు సమైక్యత అవసరం



**గుంటూరు జిల్లా, జనవరి 5 :** తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలున్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభలో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులిచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.

## తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ మొదలైన చలి పంజా



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్య గమనికను జారీ చేసింది. గత కొద్ది రోజులుగా కాస్త తగ్గుముఖం పట్టిన చలి తీవ్రత మళ్లీ పుంజుకోనుంది. సోమవారం నుంచి సుమారు వారం రోజుల పాటు ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోయే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోయే ఛాన్స్ ఉండటంతో జనం అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. తెలంగాణలో చలి గాలుల ముప్పు: తెలంగాణలో రానున్న వారం రోజులు రాత్రి వేళల్లో చలి విపరీతంగా ఉండబోతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో 'కోల్డ్ వేవ్ల పరిస్థితులు ఏర్పడవచ్చు. పగటిపూట ఎండ ఉన్నప్పటికీ, ఉష్ణోగ్రతలు 25–26 డిగ్రీలకే పరిమితం అవుతాయి. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుండి 3 డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అలాగే తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కురిసే అవకాశం ఉన్నందున వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి. ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం ఇలా: ఏపీలో కూడా చలి తన ప్రభావాన్ని చూపబోతోంది. అమరావతి వాతావరణ కేంద్రం నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో ఈశాన్య మరియు తూర్పు దిశల నుంచి గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో రాగల మూడు రోజుల పాటు ఉత్తర కోస్తా ఆంధ్ర, రాయలసీమ మరియు యానాం ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంటుంది. కొన్ని ప్రాంతాల్లో మాత్రం ఉదయం పూట దట్టమైన పొగమంచు కమ్మేసే అవకాశం ఉంది. అయితే, తెలంగాణతో పోలిస్తే ఏపీలో కనిష్ట ఉష్ణోగ్రతల్లో భారీ మార్పులు ఉండకపోవచ్చు కానీ చలి గాలి ప్రభావం మాత్రం కనిపిస్తుంది. ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు: చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు మరియు శ్వాసకోశ ఇబ్బందులు ఉన్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తెల్లవారుజామున ప్రయాణాలు చేసేవారు పొగమంచు కారణంగా జాగ్రత్తగా వాహనాలు నడపాలని అధికారులు కోరుతున్నారు. ఈ వారమంతా ఆకాశం నిర్మలంగా ఉండి పొడి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, 06 జనవరి 2026

# నవాబ్ పేట మల్లన్న కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు

**మెదక్ టౌన్ జనవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

ఎమ్మెల్యేకు స్వాగతం పలికిన ఆలయ నిర్వాహకులు జిల్లా కేంద్రమైన మెదక్ నవాబ్ పేట శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రోహిత్ రావు ఆలయ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రోహిత్ రావు దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవాబ్ పేట గొల్ల కురుమ సంఘ సభ్యులు, కాలనీవాసులు ఈ జాతర పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో తీస్తుళ్తానని ఆయన అన్నారు. మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తనంతో సంతోషంగా ఉందన్నారు. ఆలయ నిర్వా హకులు ఎమ్మెల్యేకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యం గౌడ్, నవాబ్ పేట గొల్ల కురుమ సంఘం సభ్యులు, కాంగ్రెస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.





# చీకటిలో ఉన్న 23వర్డ్, 24వర్డ్ బస్తీని వెలుగులోకి తీసుకురావాలని మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసిన బీజేవైఎం మెదక్ జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్



**మెదక్ టౌన్ జనవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సోమవారం రోజు మెదక్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి ముత్యాలమ్మ దేవాలయం వెనక ఉన్న కూడలిలో 24వ వార్డ్ 23వ వార్డు మధ్యలో ఉన్న ఐమాక్స్ లైట్ గత కొన్ని నెలలుగా నిరుపయోగంగా ఉండటం జరిగింది అప్పటి కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరం ఐమాక్స్ లైట్ వెలగకపోవడం వల్ల రాత్రివేళలో ఆడవాళ్లు వెళ్తున్నప్పుడు కొందరు ఆకతాయిలు వేధించడం మరియు రద్దీగా ఉండే ప్రదేశం కావున చిన్న పిల్లలకి ప్రమాదాలు జరగడం చీకటి వలన దొంగతనాలు జరగడం జరుగుతుంది కావున ఐమాక్స్లైట్ ని వెంటనే మరమ్మతులు చేయించి చీకటిలో ఉన్న బస్తీని వెలుగులోకి తీసుకురావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమం లో , ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాద్ బిజెపి పట్టణ అధ్యక్షుడు నాయని ప్రసాద్ 23,24 వర్డ్ ప్రజలు పాల్గొన్నారు..

# లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్ ఉ రూ.26,183 నగదు స్వాధీనం

**- జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**





**మెదక్.. పాపన్నపేట మండలం జనవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట పోలీస్ సిబ్బంది కలిసి జూదంపై ఆకస్మిక దాడి నిర్వహించారు.ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది:దాదిగారి కృష్ణగౌడ్, పుట్టి బాగయ్య, వగ్గు యాదయ్య, మెగావత్ కిషన్, నీరుడి లక్ష్మణ్.అదేవిధంగా పేకాటలో పాల్గొని పరారైన వ్యక్తులు: గుండమ్మ సాయిలు,పుట్టి బండాల సత్యనారాయణ,బెస్త వెంకటేశం,బుద్ధి సాయమ్మ,కర్రె సాయమ్మ సాయిలు,కోలా ధన్సింగ్. జూదం ఆడుతున్న ప్రదేశం నుండి మొత్తం రూ.26,183/- నగదును స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. పరారైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానీదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు.

# ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదులను స్వికరించిన జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు



**మెదక్ టౌన్ జనవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు గ్రామాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను, వివాదాలను, పోలీసు సంబంధిత ఇబ్బందులను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,కి నేరుగా వివరించారు. కార్యక్రమంలో ఎస్పీ ఒక్కొక్క ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య లను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్‌ఇన్స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొన్నింటిపై సంబంధిత ఎస్.ఎచ్.ఓ లతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా పోలీస్ అధికారులను సంప్రదించాలని, చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడం మా ప్రధాన బాధ్యతని, పోలీస్ వ్యవస్థ ప్రజల కోసం ఉందని, ఎవరి జోక్యం లేకుండా నిర్భయంగా తమ సమస్యలను వెల్లడించాలని,ఇప్పటికే ప్రజావాణి ద్వారా పరిష్కారమైన అనేక కేసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

# మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**





**మెదక్ టౌన్ జనవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైనమెదక్ సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలను ఆయన అభినందించారు. మహిళలకు ఎంతో ఇష్టమైన సంక్రాంతి పండుగ వేళా ముగ్గుల పోటీ నిర్వహించడం సంతోషించే దగ్గ విషయం అన్నారు. మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా సమాజంలోని పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో దారించాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం దయమన్నారు. మహిళలకు ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉచిత ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు ముగ్గుల పోటీలు గెలుపొందిన మహిళలకు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస్ చౌదరి,ఎఎస్పీ మహేందర్, కాంగ్రెస్ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తుల సత్వరమే పరిష్కారం

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





**మెదక్ కలెక్టరేట్ జనవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సంబంధిత దరఖాస్తులు 32, పెన్షన్ 10, ఇందిరమ్మ ఇండ్లు 2, ఇతర 18, తో కలిపి మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్ఓ భుజంగారావు, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# టిజీవో సేవలు అమోఘం

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ కలెక్టరేట్ జనవరి 5 మెదక్ టుడే న్యూస్ ప్రతినిది**

. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో టిజిఓస్ యూనియన్ తరపున జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీజీవో అధ్యక్షులు విట్టల్ సెక్రటరీ నాగభూషణం ట్రెజరర్ శ్రీనివాస్ అసోసియేట్స్ ప్రెసిడెంట్ ఎల్లయ్య వైస్ ప్రెసిడెంట్ వేణు జాయింట్ సెక్రటరీ నాగ రాజు ఆర్గనైజర్ సెక్రటరీ సుదర్శన్ ఆఫీస్ సెక్రటరీ బాల్ రెడ్డి డి పి ఆర్ ఓ రాజు మరియు లింగేశ్వర్ వారి తో పాటు వివిధ శాఖలకు చెందిన హెచ్వోడీస్ దేవకుమార్ ఎల్ల య్య శ్రీనివాస్ అనిల్ కుమార్ మొదలగున్నవారు ఈ కార్య క్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరిచినారు .జిల్లా కలెక్టర్ మంచిగా పని చేసి ముందువరుసలోమెదక్‌జిల్లాను తీస్తుళ్లాలని ఆదేశాలు ఇచ్చినారు.

RNI NO : TELTEL/2023/88524
మెదక్ టుడే
MEDAK TODAY తెలుగు దిన పత్రిక...
మంగళవారం, 06 జనవరి 2026

# కుటుంబ కలహాల నేపథ్యంలో దంపతుల ఆత్మహత్య

**- ఐలాపూర్ చిన్న తండాలో విషాదం**
**- చెట్టుకొకరు పుట్టకొకరుగా తనువు చాలించిన భార్యాభర్తలు**





**అమీన్‌పూర: జనవరి : 05 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
కుటుంబ కలహాలు రెండు నిండు ప్రాణాలను బలిగొన్నాయి. భార్య ఆత్మహత్య చేసుకుందన్న వార్త విని, మనస్తాపంతో భర్త కూడా తనువు చాలించిన విషాద ఘటన ఐలాపూర్ చిన్న తండాలో చోటుచేసుకుంది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.?గొడవపడి పుట్టింటికి వెళ్లిన భార్య:ఐలాపూర్ చిన్న తండాకు చెందిన లాల్ శేఖర్ (32), అనూష దంపతులు గత రెండేళ్లుగా అక్కడే నివాసం ఉంటున్నారు. లాల్ శేఖర్ ధోబీ పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే, గత కొంతకాలంగా వీరిద్దరి మధ్య కుటుంబ విషయాలపై తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ నెల 4వ తేదీ (ఆదివారం) భార్యాభర్తల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన అనూష తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లిపోయింది.?ఒకే రోజు ఇద్దరి మృతి: సోమవారం (జనవరి 5) ఉదయం అనూష తన తల్లిదండ్రుల ఇంట్లోని గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయం తెలుసుకున్న లాల్ శేఖర్ వెంటనే అక్కడికి చేరుకున్నాడు. గది తలుపులు పగలగొట్టి చూడగా, భార్య విగతజీవిగా వేలాడుతూ కనిపించింది. కళ్లముందే భార్య మరణాన్ని చూసి తట్టుకోలేకపోయిన లాల్ శేఖర్, భయాందోళనతో తన సొంత ఇంటికి వెళ్ళిపోయాడు. అనంతరం తన ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ప్రాణాలు వదిలాడు.?పోలీసుల దర్యాప్తు:ఒకే రోజు భార్యాభర్తలు ఆత్మహత్యకు పాల్పడటంతో తండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పేర్కొన్నారు..

# అమీన్‌పూర్ పరిధిలో ముమ్మరంగా 'స్పెషల్ సానిటేషన్ డ్రైవ్'


**- ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్ద వ్యర్థాల తొలగింపు పారిశుద్ధ్యంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: డిప్యూటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్**





**అమీన్‌పూర్, జనవరి 05: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగు పరిచే లక్ష్యంతో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ (స్పెషల్ సానిటేషన్ డ్రైవ్) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ గారు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించారు.
వ్యర్థాల తొలగింపు: అమీన్‌పూర్, బీరంగూడ, రామచంద్రాపురం (ఆర్ సి పురం), భారతీ నగర్, మరియు బొల్లారం డివిజన్లలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, ఎలక్ట్రిక్ పోల్స్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని మరియు వ్యర్థాలను సిబ్బందితో కలిసి స్వయంగా తొలగింపజేశారు.అధికారులకు ఆదేశాలు: ఎక్కడా పారిశుద్ధ్య నిర్వహణలో లోపాలు తలెత్తకుండా నిరంతరం నిఘా ఉంచాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులను హెచ్చరించారు.ఆరోగ్య జాగ్రత్తలు: వర్షాకాలం మరియు ఇతర సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాల్లో బ్లీచింగ్ మరియు ఫాగింగ్ చేయించాలని సూచించారు.ఈ పర్యటనలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డి ఈ ఈ) వెంకటరమణ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మరియు ఆయా కాలనీల నివాసితులు పాల్గొన్నారు. ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ ఈ వెంకటరమణ, ఆఫీస్ సిబ్బంది ,కాలనీవాసులు పాల్గొన్నారు

# పట్టు వదలని విక్రమార్కుడు ఎమ్మెల్యే : పటాన్చెరులో త్వరలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
Revenue (Registration.II) Department – Re-organisation of Sub District of Sangareddy and creation of Sub District of Patancheru in Medak Registration District-Orders Issued.

REVENUE (REGISTRATION-II) DEPARTMENT

G.O.Ms.No.176 Date: 31-12-2025.
Read the following:-

1. G.O.Ms.No.30, Revenue (Regn.II) Department, dated: 25.03.2023.
2. Orders of the Hon'ble High Court in W.P No.9095 of 2023, dt: 06.10.2025.
3. From the Commissioner & Inspector General of Registration & Stamps Hyderabad Lr. No. G3/5205-1/2016, Dated: 16.10.2025.

*****

ORDER:

In the references 1st read above, orders were issued for re-organisation of Sub District (Sub- Registrar Office) of Sangareddy, and to create a new Sub District (Sub Registrar Office) to amalgamate the said office with the Registrar Office, Medak at Patancheru and to change the Head Quarters of Registrar Office, Medak from Sangareddy to Patancheru, subject to the condition that the staff will be adjusted, on redeployment basis.

2. In the reference 3rd read above, the Commissioner & Inspector General of Registration & Stamps, Hyderabad informed that, certain requests have been made by the public representatives for shifting the SRO Patancheru from Sangareddy to Patancheru without resorting to shifting of Office of the District Registrar, Medak from Sangareddy to Patancheru. Further, the District Collector Sangareddy requested to retain the District Registrar Office Medak at Sangareddy as it as existing at Sangareddy headquarters and new Sub-Register Office may be created at Patancheru to cater the Mandals of Patancheru, Amenpur and Ramachandrapuram. The Hon'ble High Court in the reference 2nd read above, have permitted the Government to issue a fresh G.O to the extent of not shifting the District Registrar office from Sangareddy to patancheru and be retained at Sangareddy and to annul G.O.Ms No.30, Revenue (Regn.II) Department Dt: 25.03.2023.


3. In the circumstances reported by the Commissioner and Inspector General of Registration & Stamps, Telangana, Hyderabad and in pursuance of the orders of the Hon'ble High Court, Government, hereby order for reorganisation of Sub Registrar Office (SRO) of Sangareddy to create new Sub-District (SRO) at Patancheru, subject to the condition that, the staff will be adjusted on redeployment basis, duly annulling the earlier orders issued vide the reference 1st read above.

4. Accordingly, the following notifications will be published in an Extraordinary issue of Telangana Gazette dt:-31-12-2025.

NOTIFICATION-I

In exercise of the powers conferred under sections 5 read with Section 7 (1) of the Registration Act, 1908 (Act 16 of 1908) and in partial modification of the earlier notifications issued in this behalf, Government of Telangana hereby reorganize the Sub-District (Sub Registrar office) of Sangareddy and create new Sub-District (Sub Registrar Office) at Patancheru as following. The jurisdiction of the Sub-Districts so reorganized/created at Column No. (4) is mentioned in Column No. (5). These orders shall come into effect on and from 01.01.2026.

Contd...2


::2::

| Sl No | Name of the Registration District | Name of the Revenue District | Name of the Sub- District | Jurisdiction of Sub-District (Villages/Mandals) |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | Medak Head Quarters at Sangareddy | Sangareddy | 1.Sangareddy | All villages of Sangareddy Mandal. |
| | | | | All villages of Kandi Mandal |
| | | | | All villages of Gummadidal Mandal |
| | | | | All villages of Jinnaram Mandal |
| | | | 2. Patancheru | All villages of Patancheru Mandal |
| | | | | All villages of Ameenpur Mandal |
| | | | | All villages of Ramachandrapuram Mandal |

5. The Commissioner and Inspector General of Registration & Stamps, Telangana, Hyderabad shall take necessary further action in the matter, accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

RAJEEVGANDHI HANUMANTHU
SPECIAL SECRETARY TO GOVERNMENT

To
The Commissioner of Printing, Stationery and Stores Purchase (Printing Wing), Telangana, Hyderabad (He is requested to publish the notification and furnish 25 copies to the Commissioner & Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad and (25) copies to the Government.
The Commissioner and Inspector General of Registration and Stamps, Telangana, Hyderabad.
The District Collector, Sangareddy, Medak & Siddipet.
Copy to:
The P.S.to Hon'ble Minister (Revenue).
The P.S.to Spl. Secretary to Government.(R&S).
Sf/Scs.


//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER



**పటాన్చెరు జనవరి: 05 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నిరంతర కృషితో పటాన్చెరు కేంద్రంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు ఉన్న న్యాయపరమైన చిక్కులు తొలగిపోయాయి. ఈ మేరకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం కార్యాలయ ఏర్పాటుకు అధికారిక ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ?న్యాయ విజయం: గత రెండేళ్లుగా హైకోర్టులో ఉన్న స్టే ఎట్టకేలకు తొలగిపోయింది.ప్రభుత్వ ఆదేశాలు: రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ ఇన్స్పెక్టర్ జనరల్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు ఉత్తర్వులు జారీ చేశారు.పరిధి: అమీన్పూర్, రామచంద్రాపురం, పటాన్చెరు రెవెన్యూ మండలాల రిజిస్ట్రేషన్లు ఇకపై పటాన్చెరులోనే జరగనున్నాయి.సంగారెడ్డిలోనే జిల్లా కార్యాలయం: ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ( డిఆర్ఓ) యథవిధిగా సంగారెడ్డిలోనే కొనసాగుతుంది.?నేపథ్యం మరియు పోరాటం?2018 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు, 2023లో ప్రభుత్వం జీవో నెంబర్ 30 జారీ చేసింది. అయితే, జిల్లా కార్యాలయం మార్పుపై కొందరు కోర్టును ఆశ్రయించడంతో స్టే విధించబడింది. దీంతో పటాన్చెరు ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలు దూరమయ్యాయి. ఎమ్మెల్యే పట్టువదలకుండా ప్రభుత్వం మరియు న్యాయస్థానం దృష్టికి వాస్తవాలను తీస్తుల్లి, జిల్లా కార్యాలయం సంగారెడ్డిలో ఉంచుతూనే పటాన్చెరులో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వచ్చేలా విజయం సాధించారు.?cరియల్ ఎస్టేట్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం ఈ కార్యాలయాన్ని సాధించుకోవడం సంతోషంగా ఉంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, తాత్కాలిక వేదిక: పటాన్చెరు డివిజన్ పరిధిలోని పాత ఎమ్మార్వో కార్యాలయం నుంచి త్వరలో సేవలు ప్రారంభం కానున్నాయి.శాశ్వత భవన నిర్మాణం కోసం ఇప్పటికే 5 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే ప్రభుత్వానికి విన్నవించారు.

# పోచారం మల్లన్న జాతరలో కార్పొరేటర్ మెట్టు కుమార్, బి ఆర్ ఎస్ నాయకుడు మాణిక్ యాదవ్





**పటాన్‌చెరు, జనవరి :05 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు నియోజవర్గం పరిధిలోని ముత్తంగి డివిజన్ పోచారం గ్రామంలో వెలిసిన మల్లన్న స్వామి జాతర మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఆలయానికి చేరుకున్న వారికి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.పూజా కార్యక్రమాల అనంతరం జాతర ప్రాంగణమంతా కలియతిరుగుతూ భక్తులతో కలిసి మెట్టు కుమార్, మాణిక్ యాదవ్ సందడి చేశారు. గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా ముచ్చటించి, వారి యోగక్షేమాలను, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జాతరను ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు.భక్తులకు జాతర శుభాకాంక్షలు తెలుపుతూ.. మల్లన్న స్వామి కృపాకటాక్షలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీశైలం యాదవ్, పోచారం మాజీ సర్పంచ్, జగన్, పోచారం మాజీ సర్పంచ్ బిక్షపతి,స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మన ఫొటోనే కదా అని డీపీలో పెడితే - మార్ఫింగ్‌తో బెదిరిస్తున్న సైబర్ నేరగాళ్లు



**నిజామాబాద్ :** సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్తరకమైన నేరాలతో రెచ్చిపోతున్నారు. కొందరు మెసేజ్?ల రూపంలో లింకులు పెడుతూ మరికొందరు ఆఫర్లు అంటూ బ్యాంకు ఖాతాల్లోని నగదును కాజేస్తున్నారు. ఇంకొందరు ఏకంగా ఫొటోలను మార్చి బెదిరింపు చర్యలకు పాల్పడుతూ బాధితుల నుంచి నగదును కాజేస్తున్నారు. వివరాల్లోకి వెళితే,వాట్సప్ డీపీని వినియోగించి : ఓ వ్యక్తి తన భార్యతో ఫొటో తీసుకున్నారు. దానిని తన వాట్సప్?లో డీపీ (డిస్‌ప్లే పిక్చర్)గా పెట్టుకున్నారు. సైబర్ నేరగాళ్లు ఆ చిత్రాన్ని ఆధారంగా చేసుకుని దానిని మార్ఫింగ్ చేశారు. సదరు మహిళ మరో వ్యక్తితో సన్నిహితంగా ఉన్నట్లు దానిలో మార్పులు చేశారు. ఆపై దానిని తన భర్తకు పంపించారు. ఈ రకంగా వారిని వేధించారు. ఈ ఫొటోలను వైరల్? చేయకుండా ఉండేందుకు తమకు కొంత డబ్బులు పంపించాలని డిమాండ్ చేశారు. కాగా బాధితుడు ఈ విషయాలను దగ్గరలోని పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేశారు.120 మంది బాధితులు : నేరగాళ్లు సామాజిక మాధ్యమాల ఆధారంగా వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి మహిళలను లైంగికంగా వేధిస్తున్నారని, పలువురిని డబ్బులు డిమాండ్ చేస్తున్నారని 2025లో 120 మంది బాధితులు సైబర్ క్రైం విభాగాన్ని ఆశ్రయించారు. వారిలో ఫేస్?బుక్?లో 26, ట్విటర్ యూజర్లు 94 మంది బాధితులు ఉన్నారు. దీంతో 7 కేసులు నమోదయ్యాయి.మాయమాటలతో నమ్మించి : వరంగల్?కు చెందిన ఓ బాలిక సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటుంది. ఓ రోజు ఆదిలాబాద్?కు చెంది ఓ యువకుడు సదరు బాలిక డీపీ చిత్రాన్ని అందంగా మార్చి ఆమెను మాటల్లో దింపాడు. ఆపై ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. మాయమాటలతో ఆమెను నమ్మించాడు. అతడు చెప్పిన మాటలు నమ్మిన ఆ యువతి ఇంటిని విడిచి పెట్టి వెళ్లిపోయింది. అయితే ఆమె మార్గం మధ్యలో నిజామాబాద్? రైల్వే పోలీసుల కంటపడింది.వ్యక్తిగత సమాచారాన్ని దోచుకొంటూ : సామాజిక మాధ్యమాల్లో పెట్టే డీపీలు ప్రమాదాలను కొనితెస్తున్నాయి. సైబర్ నేరగాళ్లు, ప్రబుద్ధులు ఇంటర్నెట్?లో ఇతరుల వ్యక్తిగత సమాచారాన్ని దోచుకొంటున్నారు. సంబంధిత వ్యక్తుల ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసి వారిపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారు. యువతులను లైంగికంగా వేధిస్తున్నారు. ఆపై డబ్బులు కావాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. అయితే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఇలాంటి వాటినుంచి బయటపడొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.ఈ జాగ్రత్తలు పాటించండి :ఇన్?స్టాగ్రాం, ఫేస్‌బుక్, వాట్సప్, ట్విటర్ వంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత చిత్రాలు అపరిచితులకు అందుబాటులో ఉండకుండా లాక్ చేసుకోవాలి.పేరు, చిరునామా, ఫోన్? నంబరు, చేసే పని, ఇతర వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలి.యువత ముఖ్యంగా యువతులు, బాలికలు, అపరిచితులతో పరిచయం పెంచుకోవద్దు.ఫొటోలు, పోస్టుల్లో లొకేషన్? తెలియకుండా ఫోన్?లో జియో ట్యాగింగ్ ఆప్షన్? డిసేబుల్ చేసుకోవాలిమైనర్లు సోషల్ మీడియాలో చురుగ్గా ఉండకుండా తల్లిదండ్రులు నిఘా ఎంతో ముఖ్యం.ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తాం : సైబర్ వేధింపులు, మోసాలపై 1930 టోల్?ఫ్రీ, లేదా డయల్ -100కి సత్వరం సమాచారమివ్వాలని నిజామాబాద్ సైబర్ క్రైం, ఆర్?ఎస్?ఐ నిషిత్ సూచించారు. బాధితులు భయపడకుండా ధైర్యంతో ఉండాలని బాధతో కుంగిపోయి స్వీయహాని చేసుకోవద్దని అన్నారు. ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు.cసైబర్ వేధింపులు, మోసాలపై 1930 టోల్?ఫ్రీ, లేదా డయల్ -100కి సత్వరం సమాచారమివ్వాలి. భయపడకుండా ధైర్యంతో ఉండాలి. కుంగిపోయి స్వీయహాని చేసుకోవద్దు. ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కరిస్తాం.c - నిషిత్, సైబర్ క్రైం, ఆర్?ఎస్?ఐ, నిజామాబాద్

# సంక్రాంతి పండగకు 1,200 ప్రత్యేక బస్సులు - నగరం నలువైపుల నుంచి అందుబాటులో




**హైదరాబాద్ :** సంక్రాంతి పండగకు నగరం నుంచి 1,200 బస్సులు అందుబాటులో ఉండేలా గ్రేటర్ హైదరాబాద్ ఆర్టీసీ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జనవరి 9 నుంచి 15 వరకు ఈ ప్రత్యేక బస్సులు నగరం నలువైపులా ఉన్న ఆర్టీసీ డిపోల నుంచి నడిపేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. డిమాండ్ ఆధారంగా మరిన్ని బస్సులను నడిపేందుకు ప్రయత్నిస్తున్నట్టు సంబంధిత అధికారులు వెల్లడించారు.ఏపీలోని పలు ప్రాంతాలకు : నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, తిరుపతి, కాకినాడ, కందుకూరు, విజయవాడ, రాజమండ్రి, ఉదయగిరి తదితర ప్రాంతాలకు బస్సులు అందుబాటులో ఉండేలా కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్?లోని బీహెచ్ఈఎల్ డిపో ఆర్సీపురం నుంచి మియాపూర్, కేపీహెచ్‌బీ, ఔటర్ రింగ్? రోడ్డు మీదుగా అమలాపురం, కాకినాడ, నర్సాపురం, విశాఖపట్నం, రాజమండ్రి, పోలవరం, గుంటూరు, విజయవాడతో పాటు ఇతర ప్రాంతాలకు బస్సులు నడపనున్నట్టు బీహెచ్ఈఎల్ డిపో అధికారులు ప్రకటించారు.స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి : సంక్రాంతి సెలవులకు ఊరెళ్తున్న హైదరాబాద్? నగర వాసులు స్థానిక పోలీసులకు సమాచారం అందించి వెళ్లాలని సీపీ సజ్జనార్ ఆదివారం సూచించారు. ఎక్కువ రోజులు విహార యాత్రలు, దూర ప్రాంతాలకు వెళ్లే కుటుంబాలు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పండక్కి దొంగలు, అంతర్రాష్ట్ర ముఠాలు చేతివాటం ప్రదర్శించే అవకాశం ఉండటంతో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించనుంది. దీంతో రాత్రి గస్తీని మరింత పెంచారు. పాత నేరస్థుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచారు..సంక్రాంతికి హైదరాబాద్? నుంచి ఆంధ్రప్రదేశ్?కు వెళ్లేవారి సంఖ్య భారీగానే ఉంటుంది. ఈ సందర్భంగా రైళ్లు, బస్సులకు భారీగా డిమాండ్ ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలోనే ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సౌత్? సెంట్రల్? రైల్వే ఇప్పటికే కొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించగా, వాటిల్లో టికెట్లు చాలా వేగంగా అమ్ముడై పోయాయి. దీంతో కొంతమందికి రిజర్వేషన్ చేసుకోవడానికి అవకాశం లేకుండా పోయింది. అలాంటి వారి కోసం మరో 11 సంక్రాంతి స్పెషల్? ట్రైన్లను ప్రకటించింది. ఈ సందర్భంగా వాటికి సంబంధించిన వివరాలను దక్షణ మధ్య రైల్వే తెలిపింది. ఆయా రైళ్లు ఏ మార్గాల్లో ప్రయాణిస్తాయి? ఏయే తేదీల్లో ఉన్నాయి? వాటి బుకింగ్స్? తదితర వివరాలను ప్రకటనలో పేర్కొంది.జనవరి 7 నుంచి 12వ తేదీల మధ్య : జనవరి 7 నుంచి 12వ తేదీల మధ్య కాకినాడ నుంచి వికారాబాద్, వికారాబాద్-పార్వతీపురం, కాకినాడ టౌన్-వికారాబాద్, పార్వతీపురం-వికారాబాద్, పార్వతీపురం-కాకినాడ టౌన్, సికింద్రాబాద్-పార్వతీపురం మధ్య ఈ రైళ్లు రాకపోకలు సాగించనున్నాయని దక్షణ మధ్య రైల్వే పేర్కొంది. ఆయా ట్రైన్లలో 1ఏసీ, 2 ఏసీ, 3 ఏసీ, స్లీపర్ కోచ్‌లతో పాటు సెకండ్ క్లాస్ కోచ్‌లు కూడా అందుబాటులో ఉంచినట్లు దక్షణ మధ్య రైల్వే వెల్లడించింది. ఆయా రైళ్లకు సంబంధించి ముందస్తుగానే బుకింగ్స్ ప్రారంభమయ్యాయని తెలిపింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..